క్లుప్తంగా

కుమారస్వామికి విశేష పూజలు



శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా ఈఓ ఎస్ లవన్న, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిది



లింగం వీధిలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని లింగం వీధిలోని పోలీసు క్వాటర్స్ లైన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారించేందుకు మొక్కలను పెంచాలన్నారు. ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క చొప్పున్న నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవూఫ్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామయ్య, భార్గవ్‌తేజ, అబుబక్కర్, రమేష్, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ రవియాదవ్

నందికొట్కూరు రూరల్ : విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని బిజినవేముల గ్రామ సర్పంచ్ రవి యాదవ్ సూచించారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అబూబకర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో తీర్చిదిద్దాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రవణమ్మ, సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి

జూపాడుబంగ్లా: విద్యార్థులను చదువుతోపాటు ఆటలు, పాటలు, క్రీడల్లో తీర్చిదిద్దాలని వైస్ ఎంపీపీ రవణమ్మ, సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తంగడంచ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి రామ్ సైడ్స్ కంపెనీ సీఈఓ సీవీ కృష్ణారెడ్డి సహకారంతో బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పలకలు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దేవదానం, కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ వీరభద్రప్ప, బ్రాంచ్ ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



ఎంబీబీఎస్ విద్యార్థిని సౌజన్యను సన్మానిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొత్తపల్లి: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎంపీటీసీ సోమల స్రవంతి అన్నారు. మంగళవారం గువ్వలకుంట్ల గ్రామంలో ఎంపీపీ యూపీ పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు ఉశేనయ్య ఆధ్వర్యంలో ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన విద్యార్థిని సౌజన్యను సన్మానించారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు.

బీమా సాయం అందజేత

మిడుతూరు: మిడుతూరు సచివాలయం-1 పరిధిలో సంజామల సలీంబాషా సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద భార్య జమాల్‌బీకి సర్పంచ్ జయలక్ష్మమ్మ చేతుల మీదుగా రూ.10 వేలు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తువ్వా లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీ దేవమ్మ, పంచాయతీ కార్యదర్శి సుధీర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, గ్రామ వలంటీర్ పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణఅధ్యక్షులు సయ్యద్‌మీర్



మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్



మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు



ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన డీడీ అలాన్ చోంగ్ టెరాన్



శ్రీశైలం జెడ్పీ పాఠశాలలో జెండావిష్కరణ చేసిన దృశ్యం

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆత్మకూరు: ఆత్మకూరు డివిజన్ పరిధిలో మంగళవారం 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా వాడవాడలా జాతీయ పతాకం రెపరెపలాడింది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్‌మీర్, ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారి రాయుడు, అంజుమన్ కమిటీ కార్యాలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరావు, మదరసా మదీనదుల్ ఉలూమ్ వద్ద మదరసా కమిటీ చైర్మన్ రషీద్, ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ దాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమాదేవి, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ వద్ద మార్కెట్‌యార్డ్ చైర్మన్ బాలస్వామి యాదవ్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి ,పంచాయితీ రాజ్ కార్యాలయం వద్ద పీఐయూ డీఈ మురహరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద డీఈ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయం, స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద డీఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వరావు, ఆర్డీఓ కార్యాలయం ఆర్డీఓ సత్యనారాయణరెడ్డి, ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ సీఐ నాయుడు జెండా వందనం గావించారు. అలాగే మండలంలోని సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేశారు. పాఠశాలలు, కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యాక్రమాలు, జాతీయ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు.



ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఆర్డీఓ దాస్

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో డీడీ అలాన్ చోంగ్ టెరాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణపతాకాలన్ని ఎగురవేశారు. అలాగే మండలంలోని అన్న గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయజెండాను ఎగురవేశారు. స్థానిక నారాయనా విద్యావిహార్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు.

శ్రీశైలం: శ్రీశైలదేవస్థానం పరిధిలో మంగళవారం వన్‌టౌన్, టూటౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లతో పాటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో కలిసి పీఠాధిపతి ముసుగు శ్రీనివాసరావు జెండా విష్కరణ చేశారు.

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం డ్యామ్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. సర్కిల్ కార్యాలయంలో డీఈలు తంగరాజు , చిట్టిబాబు, స్పెషల్ ప్రొటెక్షన్‌ఫోర్స్ ఆర్ఐ రమణ పాల్గొన్నారు. ఏపీ జెన్‌కో కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సుధీర్‌బాబు, ఐటీడీఏ కార్యాలయంలో పీఓ రవీంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే కళాశాలలు, పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు జెండా వందనం చేశారు.



గాజులపల్లె మదరసాలో జెండావిష్కరణలో ముస్లిం సోదరులు

లిటిల్‌ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వెలుగోడు: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ చికెన్ బాబు, తెలుగు గంగ కార్యాలయంలో డీఈ వెంకటేశ్వర్లు శెట్టి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట ప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల జయపాల్, లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లో రెంజర్ ఎంఏ ఖాన్, థెరిస్సా స్కూల్‌లో హెచ్‌ఎం అతావుల్లా బాషా, ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

మహానంది: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. మహానంది దేవస్థానంలో చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిలు జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జనార్దన్‌శెట్టి, ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగేంద్రప్రసాద్ జెండా ఆవిష్కరించారు. గాజులపల్లెలోని మదరసా ఏ హయాతుల్ ఇస్లాంలో ఖాజీ మౌలానా అబ్దుల్ మన్నన్, ముస్లింలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వీరమరణం పొందినవారి సేవలను కొనియాడారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జెండావందనం నిర్వహించారు.

బండిఆత్మకూరు మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జెడ్పీటీసీ రామతులశమ్మల ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో వాసుదేవగుప్త, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మల్లికార్జున జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు.



శ్రీశైలండ్యామ్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ ఈ శ్రీరామచంద్రమూర్తి



మహానందిలో జెండా వందనం చేస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ, సిబ్బంది



నందికొట్కూరులో జెండా వందనం చేస్తున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి



నందికొట్కూరు కోర్టులో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న జడ్జీలు



జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఐజయ్య



దేశనాయకుల వేషధారణలో చిన్నారులు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అంగరంగవైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రయదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్, సబ్ జైల్‌లో సూపరిండెంట్ మల్లయ్య, మదరసాలో ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎన్వీ రమణ, మాజీ ఎమ్మెల్యే ఐజయ్య ఆయన స్వగృహం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, సహకార సొసైటిలో, పాఠశాల్లో, ప్రజా సంఘాల కార్యాలయాల్లో, ఊరు వాడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, టీపీఓ బాలమద్దయ్య, కౌన్సిలర్లు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్ : నందికొట్కూరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డిలు జాతీయజెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

పాములపాడు: మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియ, ఎంపీడీఓ గోపీకృష్ణ, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో పీఎంసీ చైర్మన్లు జాతీయజెండాను ఎగురవేశారు.

జూపాడుబంగ్లా: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ సువర్ణమ్మ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద డాక్టర్. గంగాధర్, పారుమంచాల పీహెచ్‌సీ వద్ద డాక్టర్ మౌనిక, వెటర్నరీ కార్యాలయం వద్ద ఏడీ రామాంజనేయనాయక్, సహకార సొసైటీ వద్ద చైర్మన్ వై.వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, సచివాలయాల వద్ద సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు జండా వందనం నిర్వహించారు.

మిడుతూరు: మండలంలోని కలమందలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ కార్యాలయంలో సహకార సొసైటీ అధ్యక్షుడు నాగతులసిరెడ్డి, మండల రిసోర్స్ భవనంలో ఎంఈఓ శ్రీనాథ్, ఆయా పాఠశాలలు, కళాశాలల్లో, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో జెండావందనం నిర్వహించారు.

కొత్తపల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో మంగళవారం 77 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్‌తహసీల్దార్ పెద్దన్న, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత, ఎంపీడీఓ మేరి జెండా ఎగురవేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ శ్రీరాములు ఆధ్వర్యంలో ఎంపీపీ కుసుమలత, పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, బాబా పక్రుద్దీన్ జెండా వందనం నిర్వహించారు.

పగిడ్యాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భారతీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జున, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుజన, జెడ్పీ పాఠశాలలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల వద్ద విద్యా కమిటీ చైర్మన్‌లు జెండా ఎగురవేసి సంబరాలు జరిపారు.



నందికొట్కూరు సబ్ జైల్‌లో జెండావందనం చేస్తున్న సూపరిండెంట్ మల్లయ్య



మదరసాలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్



చింతలపల్లె ప్రాథమిక పాఠశాలలో జెండావందనం



కొత్తపల్లిలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి



పాములపాడు జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సరోజినీ



జూపాడుబంగ్లాలో.. ఎంపీపీ సువర్ణమ్మ



మాసపేటలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి



పగిడ్యాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి

త్రిముఖ వ్యూహంతో దేవస్థాన అభివృద్ధి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానంలో వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించడం, భక్తులకు సౌకర్యాల కల్పన, క్షేత్రాభివృద్ధి అనే త్రిముఖ వ్యూహంతో దేవస్థానం ముందుకెళ్తుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న తెలిపారు. మంగళవారం శ్రీశైల దేవస్థానంలో 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ఈఓ ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి సభ్యులు ఓ.మధుసూదన్‌రెడ్డి, ఎం.విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థాన పరిపాలన కార్యాలయ భవన ప్రాంగాణంలో జాతీయ పతాకం ఎగురవేశారు. నెల్లూరుకు చెందిన సాయిలలిత కూచిపూడి నృత్యనికేతన్ వారు దేశభక్తి గేయానికి సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.



జాతీయజెండాను ఎగురవేస్తున్న ఈఓ ఎస్ లవన్న

అనంతరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి యూనీఫాంలను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన సహాయ కమిషనర్ వెంకటేష్, ఏఈవోలు హరిదాసు, ఈఈలు వి.రామకృష్ణ, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలప్రభ ఎడిటర్ డా.సి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

వెలుగోడు : పట్టణంలోని క్రాంతి వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ అమిరూన్ బీ పాల్గొన్నారు. దాతలు 10 బస్తాల బియ్యాన్ని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఎంఈవో బ్రహ్మంనాయక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు షంషేర్ అలీ, మౌలాలి, భాస్కర్ రెడ్డి తదితరులు ఒక్కో బస్తా బియ్యాన్ని అందించారు.

రిటైర్డ్ జవాన్లకు ఘన సన్మానం

పగిడ్యాల: నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని పురష్కరించుకుని మంగళవారం స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో రిటైర్డ్ జవాన్లను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ వెంకటరమణ ఆధ్వర్యంలో రిటైర్డ్ జవాన్లు మద్దిలేటి, చిన్న చింతలయ్యలకు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించి వందన సమర్పణ చేశారు. కార్యక్రమానికి ఎంఈఓ సుభాన్, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ జవాన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అమరవీరుల త్యాగాలు ఎనలేనివి

జూపాడుబంగ్లా: స్వాతంత్ర్యపోరాట యోధుల త్యాగాలు ఎనలేనివని తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, సర్పంచ్ పల్లెనిర్మలమ్మ అన్నారు. మంగళవారం పోతులపాడు గ్రామంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు, చిత్రాలతో కూడిన శిలాఫలకాన్ని సర్పంచ్ నిర్మలమ్మతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివానందరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, ఈసీ నజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

టిల్లర్ కిందపడి వ్యక్తికి గాయాలు

మహానంది: పొలం పనులు చేస్తుండగా టిల్లర్ కింద పడటంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం గాజులపల్లెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పొట్టల నరసింహుడు పొలంలో సేద్యం పనులకు వెళ్లాడు. పవర్ టిల్లర్ వెనక్కి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఆయనను 108వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

నందికొట్కూరు: కడుపునొప్పి తాళ్లలేక ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్వీ రమణ తెలిపిన వివరాల మేరకు.. పెద్ద సుబ్బారాయుడు స్వగ్రామం వెలుగోడు మండల పరిధిలోని రేగడగూడూరు. కుమారుడు జయరాముడు బెంగళూరులో టైలరు పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుమారుడి దగ్గరనే ఉంటూ నెలకు ఒక్క సారి సొంతూరికి వచ్చి పింఛన్ తీసుకొని వెళ్లేవాడు. మృతుడు నిత్యం కడుపునొప్పితో బాధపడుతుండేవాడని కుమారుడు తెలిపారు. ఈ నెల పింఛన్ తీసుకొని 13వ తేదీన రేగడగూడూరు నుంచి నందికొట్కూరు బస్టాండ్ చేసుకున్నాడు. కడుపునొప్పి రావడంతో పురుగుల మందు తాగాడు, కోడలు తరుపున బంధువులు పట్టణంలోని ఎస్.ఎస్.ఆర్ నగర్‌లో ఉన్న సుబ్రహ్మణ్యం వద్దకు వెళ్లి నేను కడుపునొప్పి తట్టుకోలేక పురుగుమందు తాగినట్లు చెప్పాడు. వెంటనే కొడుకుకు ఫోన్ ద్వారా సమాచారం అందించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ 14న అర్ధరాత్రి చనిపోవడంతో కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసునట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం వైఎస్ జగన్ పాలనలో పేదలకు గౌరవం

మహానంది: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. బుక్కాపురం మజరా గ్రామమైన పుట్టుపల్లెలో మంగళవారం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ.5లక్షలతో నిర్మించిన నూతన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, మహానంది ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, నాయకులు కుంచపు శ్రీనివాసులు, కందుల రఘురామిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బెలగల మల్లీశ్వరుడు, దిమ్ము బలరాముడు, రమణయ్య, పిట్టల నాగన్న పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులతో ఎమ్మెల్యే శిల్పా

మహానందిలో వైదిక కమిటీ ఏర్పాటు


మహానంది: మహానంది దేవస్థానంలో మంగళవారం వైదిక కమిటీని నియమించినట్లు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, వేదపండితులు రవిశంకర అవధాని, ఉప ప్రధాన అర్చకులు వనిపెంట జనార్దనశర్మలతో కమిటీ వేశారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ స్వామి,అమ్మవార్లకు చేయాల్సిన నిత్య ఉత్సవ సేవలు, పక్ష, మాస, సంవత్సరోత్సవాలను నియమబద్ధంగా, సంప్రదాయాలకు అనుగుణంగా చేస్తున్నట్లు చెప్పారు.

సేవలకు సత్కారం

సాక్షి నెట్‌వర్క్: వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. వీరికి మంగళవారం నంద్యాలలో జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆంజాద్‌బాషా, కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ అవార్డులను ప్రదానం చేశారు.



జీఎస్ఎస్‌రెడ్డి ఎంపీడీఓ



అనితాబాయి, అంగన్‌వాడీ వర్కర్, వెలుగోడు



క్రిష్ణమూర్తి ఎస్ఐ



అవార్డు అందుకుంటున్న టౌన్ సీఐ విజయభాస్కర్

ఇబ్రహీం జైల్ వార్డర్



బీవీ రమణ హెడ్‌కానిస్టేబుల్



శ్రీనివాసులు ఏపీఎం



రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్